

# కబీర్ జ్ఞానదీపికలు

### - గాయత్రి

తొలి పలుకు

భారతీయ తాత్త్విక చరిత్రలో, ఆసక్తికలిగించే వ్యక్తిత్వాలలో, కబీరు ఒకరు. శరీరాడంబరాలను తృణీకరించినప్పటికీ, ఆయన సన్యాసి కాదు, గృహస్థుడే. గృహస్థ జీవన ప్రాశస్త్యాన్ని, అది ప్రేమ, ముక్తికి అందిచే అవకాశాలనీ, పరమోత్కృష్టమైన సత్యాన్ని పొందాలనే మానవ తృష్ణ తీరే రంగస్థలంగా తన గీతాలలో అభివర్ణించాడు. తన జీవితపు తొలినాళ్ళలోనే హిందూ సాధువైన రామనందులకు శిష్యుడైనారు. ఆధ్యాత్మిక సాధనలో అత్యున్నత శిఖరాలు అధిష్ఠించి, ఆ సాధనా క్రమంలో తను పొందిన అనుభూతులను తన మాతృ భాష హిందీలో గీతాగానాలాలపించేవారు. అలా పాడుకొన్న ఎన్నో గీతాలను భారతీయ ఆధ్యాత్మికలోకం ప్రోది చేసుకొని హృదయాలలో దాచుకొన్నది. అటువంటి గీతాలలో ఒక 100 గీతాలను విశ్వకవీంద్రులైన రవీంద్రనాథ్ ఠాగూర్ వారు ఎన్నుకొని, ఆంగ్ల భాషలోని అనువాదం చేశారు. రవీంద్రులపై ఈ గీతాల ప్రభావమెంతగా ఉన్నదో ఈ అనువాదాన్ని చదివితే అర్థమౌతుంది. ఆయన గీతాంజలి గీతాలకు ఒక విధంగా కబీరు తత్త్వచింతనే ప్రేరణయేమో అనిపిస్తుంది. ఈ ఆంగ్ల అనువాదాన్ని ఆధారం చేసుకొని, ప్రస్తుత అనువాదం తెనుగులో చేయబడ్డది.

కబీరు గీతాలు భక్తి భావకుసుమాలే కాదు, అధ్యాత్మిక భావనా శక్తి తరంగాలు కూడా. సర్వవ్యాపకుడైన పరమాత్మకు పరిమిత దృక్పథంతో అవధులనేర్పరచడం అంగీకారం కాదాయనకు. పరిమితుడైన మానవుడు అపరిమితుడైన పరమాత్మను దర్శించే క్రమంలో ఏర్పడే అవరోధాలను ఎలా అధిగమించాలో ప్రకటించారు. అనేక యోగ సాధనా రహస్యాలనుకూడా సరళీకరించి గీతాలుగా మలచాడు. భగవదారాధనంలో తాను ప్రేయసిగా, సతిగా, దాసునిగా, ఫకీరుగా, పశువుగా, పక్షిగా, నదిగా అనేక రూపాలుగా మారిపోయి, పరంధాముణ్ణి ప్రియునిగా, ప్రభువుగా సేవిస్తారు. తను మాత్రమే తరించాలనికాదు, తన అనుభవాలను తోటి మానవులతో పంచుకొంటూ, ఉత్తేజపరుస్తూ గీతా ప్రస్థానం చేశారు. ఎంత చిన్ని చిన్ని సున్నితమైన భావనలో, ఎంత మధురమైన అనుభూతులో ఆయన పాటల పూదోటలో పరిమళించాయి. పరమాత్మపై ఊహాగానాలు అవసరంలేదు, ప్రయత్నిస్తే సత్యానుభూతి అంతరంగంలోనే సాధ్యమౌతుందంటారు. సాధనామార్గంలో గురువు పాత్రపై అపారమైన నమ్మకముందాయనకు. సద్గురువుల ఉపేక్షను సహించడాయన. తన గురువులైన రామానందులపై ఎన్ని మార్లో కృతజ్ఞతాపూర్వక భక్తిని చాటుకొన్నారు.

సద్గురువులు శ్రీ శృంగేరి శ్రీ శారదాపీఠాధిపతులైన శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి పాదపద్మాలు సేవించుకొన్న తరువాత ప్రచోదనమొందిన మనస్సుతో గురు అనుగ్రహానుపాత్రంగా చేసిన తొలి కవితానువాద సంకల్పమిది. గురుదైవానికి కృతిపురస్కరంగా నమస్సుమాంజలులర్పిస్తున్నా. పడుతూ, లేస్తూన్న తరంగాల్లాంటి జీవితంలో ఇది ఒక ఆధారం. ఇది మరిన్ని ఆరాధనా కుసుమాలను వికసింపచేస్తే, జీవితం ధన్యమైనట్లే.

నను గన్నతల్లి, నా అభ్యుదయమే తన జీవిత సర్వస్వంగా అనుదినం ఆకాంక్షించే, మా యమ్మ సీతామహాలక్ష్మికి ఈ కవనం అంకితం చేస్తున్నా.

ఈ అనువాదాన్ని తమ "కౌముది" ప్రముఖ అంతర్జాల తెలుసు మాసపత్రికలో ధారావాహికంగా ప్రచురించేందుకు అంగీకరించిన మిత్రులు శ్రీ కిరణ్ ప్రభ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలావిష్కరిస్తూ,

' గాయత్రి '

## XI

I. 131. *nis' din khelat rahî sakhiyân sang*

I PLAYED day and night with my comrades, and now I am greatly afraid.
So high is my Lord's palace, my heart trembles to mount its stairs: yet I must not be shy, if I would enjoy His love.
My heart must cleave to my Lover; I must withdraw my veil, and meet Him with all my body: {p. 55}
Mine eyes must perform the ceremony of the lamps of love.
Kabîr says: "Listen to me, friend: he understands who loves. If you feel not love's longing for your Beloved One, it is vain to adorn your body, vain to put unguent on your eyelids."

రేయింబవలూ సఖులతో సయ్యాటలు గడిచాయి
భయం ఆవరించిందిప్పుడు
నా 'ప్రభువు' మందిరం అత్యున్నతం
మెట్లెక్కేందు హృదయం తడబడుతోంది
బిడియం కూడదు
'అతని' ప్రేమ పొందేందుకు
'ప్రియుని'కై
హృదయం గాలిలో తేలిపోతోంది
ముసుగు తొలగించి
నా సర్వస్వం 'అతని'కర్పిస్తాను
నా కనులు
ప్రేమ దీపోత్సవంలో ప్రజ్వలిస్తున్నాయి
కబీరు అంటాడు
"మిత్రమా విను. ఆరాధకులను అర్థంచేసుకుంటాడతను.
ఆరాధన లేని ప్రణయం,
అలంకారాలూ, కనురెప్పల నిగనిగలెన్ని ఉన్నా, వ్యర్థం."

## XII

II. 24. *hamsâ, kaho purâtan vât*

TELL me, O Swan, your ancient tale.

From what land do you come, O Swan? to what shore will you fly?

Where would you take your rest, O Swan, and what do you seek?

Even this morning, O Swan, awake, arise, follow me!

There is a land where no doubt nor sorrow have rule: where the terror of Death is no more. {p. 56}

There the woods of spring are a-bloom, and the fragrant scent "He is I" is borne on the wind:

There the bee of the heart is deeply immersed, and desires no other joy.

ఓ హంసా, నీ పూర్వమేమిటో చెప్పు
ఏ దేశం నుండి నీ రాక ?
ఏ తీరానికి నీ గమనం ?
నీ విరామ మెక్కడ ?
నీ వాంఛిత మేది ?
ఈ ఉషోదయాన్నైనా, హంసా లే, మేలుకో
నన్ననుసరించు
ఓ ప్రదేశం ముంది,
సందేహాలూ, దుఃఖాలూ నియంత్రించవచట
లేదచట మృత్యు భయం
వనాలు వసంతంతో చిగురిస్తాయక్కడ
గాలి 'తత్త్వమసి' సుగంధాలతో వీస్తుందక్కడ
హృదయ భ్రమరం వాంఛారహితంగా రమిస్తుందక్కడ

## XIII

II. 37. *angadhiyâ devâ*

O LORD Increate, who will serve Thee?

Every votary offers his worship to the God of his own creation: each day he receives service--

None seek Him, the Perfect: Brahma, the Indivisible Lord.

They believe in ten Avatars; but no Avatar can be the Infinite Spirit, for he suffers the results of his deeds:

The Supreme One must be other than this.

The Yogi, the Sanyasi, the Ascetics, are disputing one with another: {p. 57}

Kabîr says, "O brother! he who has seen that radiance of love, he is saved."

ఓ సృష్టి కర్తా
నిన్ను సేవించే దెవరు ?
ఆరాధనంతా
తాము సృష్టించుకొన్న దైవానికే
ప్రతి దినమూ సేవలతనికే
అవిచ్ఛిన్న పరబ్రహ్మాన్ని
వాంఛిచ రెవ్వరూ
దశావతారాలంటారు
కర్మఫలానుభవం అవతారం
పరమాత్మతో ఎలా సమానం ?
యోగులూ, సన్యాసులూ, అస్తికులూ
వాదులాడుతున్నారు
కబీరు అంటాడు
"ఆ ప్రేమా దీప్తిని దర్శించినవాడే ధన్యుడు"

## XIV

II. 56. *dariyâ kî lahar dariyâo hai jî*

THE river and its waves are one
surf: where is the difference between the river and its waves?
When the wave rises, it is the water; and when it falls, it is the same water again. Tell me, Sir, where is the distinction?
Because it has been named as wave, shall it no longer be considered as water?

Within the Supreme Brahma, the worlds are being told like beads:
Look upon that rosary with the eyes of wisdom.

నదీ, దాని తరంగాలూ ఒక్కటే
బేధమెక్కడ ?
తరంగం ఉద్గమించినా నీరే
పతనం చెందినా నీరే
చెప్పండయ్యా,
తేడా ఎక్కడ ?
తరంగం అన్నంతమాత్రాన
నీరు కాకుండా పోతుందా ?
పరబ్రహ్మంలో, లోకాలన్నీ మాలలోని పూసలే
జపమాలను జ్ఞానదృష్టితో అవలోకించు

(కొనసాగింపు వచ్చే సంచికలో)

COMMENTS